అంటే ముందు ఉండేవారు. సేవకి సమర్పణ అవ్వడానికి ధైర్యం చూపారు, సమర్ధంగా అయ్యారు. ఈ స్మృతి త్యాగానికి భాగ్యం. త్యాగం చేసేసారు, ఇప్పుడు భాగ్యం గొప్పవిషయమా! త్యాగం చేసారు కానీ ఆ త్యాగం త్యాగం కాదు ఎందుకంటే ప్రాప్తి చాలా ఎక్కువ. ఏమి త్యాగం చేసారు? కేవలం తెల్లవస్త్రాలే ధరిస్తున్నారు, అంటే మరింత అందంగా అయ్యారు, ఫరిస్తాలు, దేవదూతలైపోయారు. ఇంకేమి కావాలి! ఆహారపానీయాలు కొన్నింటిని వదిలారు, అది అయితే ఈరోజుల్లో వైద్యులు కూడా ఎక్కువ తినకండి, తక్కువగా తినండి, సాధారణంగా తినండి అని చెప్తున్నారు. ఈరోజుల్లో వైద్యులు కూడా తిననివ్వటంలేదు. ఇంకేమి వదిలారు? నగలు పెట్టుకోవటం మానేసారు. ఈరోజుల్లో నగలు వెనుక దొంగలు వస్తున్నారు. కనుక వదిలి పెట్టి మంచి పని చేసారు, తెలివైనపని చేశారు. అందువలన త్యాగానికి కోటానుకోటిరెట్లు ప్రాప్తి లభించింది. మంచిది.

ఇప్పుడు బాబాకి ఏథెన్స్ ఆత్మలు జ్ఞాపకం వస్తున్నారు. (ఏథెన్స్‌లో పెద్ద సేవాకార్యం నడుస్తుంది) వారు కూడా చాలా జ్ఞాపకం చేస్తున్నారు. ఏదైనా విశాలకార్యం జరుగుతున్నప్పుడు ఆ బేహద్‌కార్యంలో బేహద్‌బాబా మరియు బేహద్‌పరివారం తప్పకుండా జ్ఞాపకం వస్తారు. సేవకు వెళ్ళిన పిల్లలు ధైర్యం గల పిల్లలు. ఎవరైతే నిమిత్తం అయ్యారో వారి ధైర్యం కార్యాన్ని శ్రేష్ఠంగా మరియు అచంచలంగా చేస్తుంది. బాబా యొక్క స్నేహం మరియు విశేషాత్మల యొక్క శుభభావన, శుభకామన పిల్లల వెంట ఉన్నాయి. బుద్ధివంతులకి బుద్ధివంతుడైన బాబా ఎవరోకరిని నిమిత్తం చేసి తన కార్యాన్ని పూర్తి చేస్తారు. అందువలన నిశ్చింతా చక్రవర్తులై లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి, శుభభావన, శుభకామన యొక్క తరంగాలు వ్యాపింపచేస్తూ ఉండండి. ప్రతి ఒక్క సేవాధారి బిడ్డకు బాప్‌దాదా పేరు మరియు విశేషత అనుసారంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు.

**సదా నిరంతర స్మృతిస్వరూప సమర్థ ఆత్మలకు, సదా స్మృతి స్వరూపంగా అయ్యి ప్రతి పరిస్థితిని మార్గమధ్యదృశ్యంగా అనుభవం చేసుకునే విశేషాత్మలకు, సదా బాబా సమానంగా నలువైపుల స్మృతి యొక్క అలను వ్యాపింపచేసే మహావీర్ పిల్లలకు, సదా తీవ్రవేగంతో పాస్‌విత్‌ఆనర్ అయ్యే మహారథి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## పవిత్రహంసల యొక్క పరిభాష .... 6-1-90

### అవ్యక్త బాప్‌దాదా తన పిల్లలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు జ్ఞానసాగరుడైన బాబా పవిత్రహంసల సంఘటనను చూస్తున్నారు. హోలీహంస అంటే స్వచ్ఛత మరియు విశేషత కలిగిన ఆత్మలు. స్వచ్ఛత అంటే మనసా, వాచా, కర్మ, సంబంధం – అన్నింటిలో పవిత్రత. పవిత్రతకు గుర్తుగా సదా తెలుపు రంగు చూపిస్తారు. పవిత్రహంసలైన మీరు కూడా శ్వేతవస్త్రధారులు, స్వచ్ఛమైన హృదయం అంటే స్వచ్ఛతా స్వరూపులు. తనువు, మనస్సు, హృదయంతో సదా స్వచ్ఛమైనవారు అంటే మచ్చలేనివారు. ఒకవేళ ఎవరైనా శరీరంతో అంటే బయటికి ఎంత స్వచ్ఛంగా ఉన్నా, శుభ్రంగా ఉన్నా కానీ మనస్సుతో స్వచ్ఛంగా లేకపోతే మొదట మనస్సుని స్వచ్ఛంగా ఉంచుకోండి అంటారు కదా! స్వచ్ఛమైన మనస్సు లేదా స్వచ్ఛమైన హృదయానికి యజమాని రాజీ అవుతారు. స్వచ్ఛమైన మనస్సు గలవారి అన్ని అభిప్రాయాలు

Created by Universal Document Converter

అంటే కోరికలు పూర్తి అవుతాయి. హంస యొక్క విశేషత - స్వచ్ఛత అంటే శుభ్రత అందువలనే బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని పవిత్రహంసలు అంటారు. పవిత్రహంసనైన నాకు నాలుగు విషయాలలో అనగా తనువు, మనస్సు, హృదయం మరియు సంబంధంలో స్వచ్ఛత ఉందా? అని పరిశీలన చేసుకోండి. సంపూర్ణస్వచ్ఛత లేదా పవిత్రతయే సంగమయుగంలో అందరి లక్ష్యం. అందువలనే బ్రాహ్మణుల నుండి దేవతలైన మిమ్మల్ని సంపూర్ణపవిత్రులు అని మహిమ చేస్తారు.కేవలం నిర్వికారులు అని అనరు, సంపూర్ణనిర్వికారులు అంటారు, 16 కళా సంపన్నులు అని అంటారు. కేవలం 16 కళలు అని అనరు, 16 కళాసంపన్నులు అని అంటారు. ఈ మహిమ మీ దేవతారూపానిదే కానీ తయారయ్యేది ఎప్పుడు? బ్రాహ్మణజీవితంలోనా లేక దేవతా జీవితంలోనా? తయారయ్యే సమయం ఇప్పుడే సంగమయుగంలో, కనుక ఎంత వరకు అంటే ఎంత శాతంలో స్వచ్ఛత అంటే పవిత్రత ధారణ చేసాను? అని పరిశీలన చేసుకోండి.

తనువు యొక్క స్వచ్ఛత అంటే సదా ఈ తనువుని ఆత్మకి మందిరంగా భావించి ఆ స్మృతితో స్వచ్ఛంగా ఉంచుకోవాలి. మూర్తి ఎంతగా శ్రేష్ఠంగా ఉంటుందో మందిరం కూడా అంతగానే శ్రేష్ఠంగా ఉంటుంది. మరి మీరు శ్రేష్ఠ మూర్తులా లేక సాధారణమూర్తులా? బ్రాహ్మణాత్మలు కల్పమంతటిలో మొదటినెంబర్ శ్రేష్ఠాత్మలు! బ్రాహ్మణుల ముందు దేవతలు కూడా స్వర్ణ తుల్యం కానీ బ్రాహ్మణులు వజ్ర తుల్యం. మీరందరు వ్రజాలమూర్తులు కదా! ఎంత ఉన్నతంగా అయిపోయారో! ఇంతటి మీ స్వమానాన్ని తెలుసుకుని ఈ శరీరరూపి మందిరాన్ని స్వచ్ఛంగా ఉంచుకోండి. సాధారణంగా ఉండాలి కానీ స్వచ్ఛంగా ఉండాలి. ఈ విధి ద్వారా తనువు యొక్క పవిత్రత సదా ఆత్మిక సువాసనను అనుభవం చేయిస్తుంది. ఈవిధమైన పవిత్రత, స్వచ్ఛత ఎంత వరకు ధారణ అయ్యింది? దేహాభిమానంలో స్వచ్ఛత ఉండదు, ఆత్మకి మందిరంగా భావించడం ద్వారా స్వచ్ఛంగా ఉంచుతున్నారు మరియు ఈ మందిరాన్ని కూడా సంభాళించడానికి మరియు నడిపించడానికి బాబా మీకు ఇచ్చారు, ఈ మందిరానికి నిమిత్తుల్ని చేసారు. మీరయితే తనువు, మనస్సు, ధనం అన్నీ ఇచ్చేసారు కదా! ఇప్పుడిక మీవి కాదు. నావి అంటారా లేక నీవి అంటారా? నిమిత్తస్థితి స్వతహాగానే నష్టోమోహాగా అంటే స్వచ్ఛత మరియు పవిత్రతను మనలో తీసుకువస్తుంది. మోహంతో స్వచ్ఛంగా ఉంచడం కాదు, బాబా ఈ సేవనిచ్చారు అని భావించి తనువుని స్వచ్ఛంగా, పవిత్రంగా ఉంచు తున్నారు కదా! లేక ఎలా వస్తే అలా నడిపించేస్తున్నారా? స్వచ్ఛత కూడా ఆత్మీయతకు గుర్తు.

అదేవిధంగా మనస్సు యొక్క స్వచ్ఛత మరియు పవిత్రత; దీని శాతం కూడా చూసుకోండి. రోజంతటిలో మనస్సులో ఏ రకమైన అశుద్ధసంకల్పం నడిచినా కానీ దానిని సంపూర్ణస్వచ్ఛత అని అనరు. మనస్సు కొరకు బాప్‌దాదా యొక్క ఆజ్ఞ - మనస్సుని నాపై ఉంచండి లేక విశ్వసేవ పట్ల ఉంచండి. మన్మనాభవ అనే మంత్రం సదా స్మృతిలో ఉండాలి. దీనినే మనస్సు యొక్క స్వచ్ఛత లేదా పవిత్రత అంటారు. మరే ఇతరవైపు అయినా మనస్సు భ్రమిస్తుంది అంటే భ్రమించడం అంటే అస్వచ్ఛత. ఈ విధి ద్వారా ఎంత శాతంలో స్వచ్ఛత ధారణ అయ్యింది? అని పరిశీలన చేసుకోండి. విస్తారం అయితే తెలుసు కదా!

**మూడవ విషయం** - హృదయం యొక్క స్వచ్ఛత. దీని గురించి కూడా తెలుసు. సత్యతయే స్వచ్ఛత. మీ స్వ ఉన్నతి కొరకు ఏ పురుషార్థం చేసినా దానిని సత్యతతో బాబా ముందు పెట్టాలి.

Created by Universal Document Converter

1.స్వ పురుషార్థం యొక్క స్వచ్ఛత. 2. సేవ చేస్తూ సత్యమైన మనస్సుతో ఎంత సేవ చేస్తున్నారు అనే దాని యొక్క స్వచ్ఛత. ఒకవేళ ఏ సేవ అయినా స్వార్థంతో చేస్తే దానిని సత్యమైన సేవ అని అనరు. సేవలో కూడా స్వచ్ఛత మరియు సత్యత ఎంత ఉంది? సేవ అయితే చేయవలసిందే అని కొందరు అనుకుంటున్నారు. ఎలా అయితే లౌకిక ప్రభుత్వ విధిని సత్యమైన మనస్సుతో చేసినా, గత్యంతరం లేక చేసినా, సోమరితనంతో చేసినా తప్పక చేయవలసిందే కదా! ఎలాగైనా 8 గంటలు గడపాలి. అదేవిధంగా ఈ సర్వశక్తివంతుని ప్రభుత్వం ద్వారా ఈ విధి లభించింది అని భావించి సేవ చేయడాన్ని సత్యమైన సేవ అనరు. సేవ అనేది కేవలం మన డ్యూటీయే కాదు, బ్రాహ్మణజీవితం యొక్క నిజ సంస్కారమే సేవ. సంస్కారం స్వతహాగానే సత్యమైన సేవ లేకుండా ఉండనివ్వదు. సత్యమైన మనస్సుతో అంటే బ్రాహ్మణజీవితం యొక్క స్వతహా సంస్కారంతో ఎంత శాతం సేవ చేసాను? అని పరిశీలన చేసుకోండి. ఇన్ని మేళాలు పెట్టాం, ఇంతమందికి కోర్స్ చెప్పాం అని కాదు, కానీ స్వచ్ఛత మరియు పవిత్రత యొక్క శాతం ఎంత ఉంది? సేవ మనకి డ్యూటీ కాదు కానీ నిజసంస్కారం, స్వధర్మం, స్వకర్మ.

**నాల్గవ విషయం -** సంబంధంలో స్వచ్ఛత. దీనిలో సార రూపంలో సంతుష్టతా రూపి స్వచ్ఛత ఎంత శాతంలో ఉంది? అనేది విశేషంగా పరిశీలన చేసుకోండి. రోజంతటిలో రకరకాల ఆత్మలతో సంబంధం ఉంటుంది. మూడు రకాలైన వారు సంబంధంలోకి వస్తారు. 1.బ్రాహ్మణపరివారం 2. వచ్చేటటువంటి జిజ్ఞాసువులు 3. లౌకిక పరివారం. రోజంతటిలో మూడు సంబంధాలలో స్వయం యొక్క సంతుష్టత మరియు సంబంధంలోకి వచ్చే ఇతరాత్మల సంతుష్టత ఎంత శాతంలో ఉంది? సంతుష్టతకు గుర్తు - మనస్సుతో స్వయం కూడా తేలికగా మరియు సంతోషంగా ఉంటారు మరియు ఇతరులు కూడా సంతోష పడతారు. అసంతుష్టతకు గుర్తు - స్వయం కూడా మనస్సుతో బరువుగా ఉంటారు. సత్యమైన పురుషార్థికి ఇలా మాట్లాడకుండా ఉంటే మంచిది, ఇలా చేయకుండా ఉంటే మంచిది ఇలా మాటిమాటికి సంకల్పం వస్తూ ఉంటుంది కానీ సోమరితనం గల పురుషార్థులకు ఈ సంకల్పం కూడా రాదు. బరువు అనేది సంతోషంగా, తేలికగా ఉండనివ్వదు. సంబంధం యొక్క స్వచ్ఛత అంటే సంతుష్టత. సంబంధం యొక్క స్వచ్ఛత మరియు సత్యత ఇదే. దీనినే మీరు సత్యానికి తిరుగులేదు అని అంటారు. పవిత్రహంసల యొక్క పరిభాష విన్నారా? ఒకవేళ సత్యత యొక్క స్వచ్ఛత లేకపోతే హంసలే కానీ పవిత్ర హంసలు కాదు. కనుక సంపన్నత మరియు సంపూర్ణత యొక్క మహిమ ఏదైతే ఉందో ఆవిధంగా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. ఒకవేళ డ్రామానుసారం ఈరోజే ఈ శరీరం యొక్క ఖాతా సమాప్తి అయిపోతే ఎంత శాతంలో పాస్ అవుతారు?కొద్ది సమయం ఆగు అని డ్రామాకి చెప్తారా! చిన్నచిన్న వారు ఇంకా చనిపోము అని అనుకుని కూర్చోకండి. ఎవరెడీ అంటే అర్థం ఏమిటి? ఇప్పుడింకా 10-11 సంవత్సరాలు ఉంది అని సమయం కోసమైతే ఎదురు చూడటంలేదు కదా? చాలా మంది 2000 సంవత్సరాలు గురించి ఆలోచిస్తున్నారు. కానీ సృష్టి వినాశనం యొక్క సమయం వేరు, మిమ్మల్ని మీరు ఎవరెడీగా చేసుకునే విషయం వేరు. అందువలన దీనిని దానితో కలపకండి. రకరకాల ఆత్మలకు రకరకాల పాత్రలు ఉంటాయి. అందువలన నాకు ఎడ్వాన్స్‌పార్టీలో పాత్ర లేదు అని లేదా నాకు వినాశనం తర్వాత కూడా పాత్ర ఉంటుంది! అని ఇలా ఆలోచించకండి. ఆవిధంగా కొంతమంది ఆత్మలకు ఉంటుంది కానీ నేను ఎవరెడీగా ఉండాలి అనుకోవాలి. లేకపోతే సోమరితనం

Created by Universal Document Converter

యొక్క అంశం వచ్చేస్తుంది. ఎవరెడీగా ఉండండి అప్పుడు 20సంవత్సరాలు బ్రతికి ఉన్నా ఏమీ పర్వాలేదు. కానీ వీటి ఆధారంగా ఉండకూడదు. వీరినే పవిత్రహంసలు అంటారు. జ్ఞానసాగరుని ఒడ్డుకి వచ్చారు కదా! ఈరోజు పవిత్రహంసల యొక్క స్వచ్ఛత గురించి చెప్పాను విశేషతలు గురించి మరలా చెప్తాను.

టీచర్స్‌కు పరిశీలించుకోవటం వస్తుంది కదా! టీచర్స్‌కు విశేషంగా సమర్పణ అయ్యే భాగ్యం లభించింది. కుటుంబంలో ఉండేవారు కూడా మనస్సుతో సమర్పితం అయ్యారు కానీ టీచర్స్‌కు విశేషమైన భాగ్యం. స్మృతి మరియు సేవయే పని. భోజనం తయారుచేస్తున్నా లేక బట్టలు ఉతుకుతున్నా - అది కూడా యజ్ఞసేవయే. అది కూడా అలౌకిక జీవితం కోసం చేస్తున్నారు. కుటుంబంలో ఉండేవారు రెండు వైపులా నిలుపుకోవలసి ఉంటుంది. మీకైతే ఒకటే పని, రెండు పనులు లేవు కదా? ఎవరైతే స్వచ్ఛత మరియు సత్యతతో బాబా మరియు బాబా సేవలో నిమగ్నం అయి ఉంటారో వారు మరే ఇతర శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. చెప్పాను కదా - యోగ్య టీచర్ యొక్క భండారా (ఖజానా) ఎప్పుడూ నిండుగా ఉంటుంది. మరలా నెల ఎలా నడుస్తుందో, మేళా ఎలా జరుగుతుందో అని చింతించవలసిన అవసరం ఉండదు. సేవతో పాటు సాధనాలు స్వతహాగానే ప్రాప్తిస్తాయి. ఆత్మిక ఆకర్షణ సేవను మరియు సేవాకేంద్రాన్ని స్వతహాగా పెంచుతూ ఉంటుంది. జిజ్ఞాసువులు ఎందుకు పెరగటంలేదు, ఎందుకు వెళ్ళిపోతున్నారు, ఎందుకు నిలవటంలేదు... ఇలా ఎక్కువ ఆలోచించకండి, ఇలా ఆలోచించటం వలన జిజ్ఞాసువులు నిలబడరు. యోగయుక్తంగా అయ్యి ఆత్మీయతతో ఆహ్వానిస్తే జిజ్ఞాసువులు స్వతహాగానే పెరుగుతారు. ఇలా జరుగుతుంది కదా? మనస్సుని సదా తేలికగా ఉంచుకోండి, ఏవిధమైన బరువు ఉండకూడదు. మీ యొక్క లేక సేవ యొక్క , సేవాసహయోగుల యొక్క బరువు ఏదైనా ఉంటే అది ఎగరనివ్వదు, సేవ కూడా ఉన్నతంగా జరుగదు. అందువలన మనస్సుని సదా స్వచ్ఛంగా మరియు విశాలంగా చేసుకోండి. ప్రాప్తులు మీ ముందుకు స్వతహాగానే వస్తాయి. ఏమి విన్నారు? సర్వ ఆత్మిక ప్రాప్తులు ఉన్నవే బ్రాహ్మణుల కొరకు, ఇక అవి మరెక్కడికి వెళ్తాయి! అధికారం మీదే. మీ అధికారాన్ని ఎవరూ దొంగిలించలేరు. మంచిది.

**పవిత్రహంసలకు, సత్యమైన యజమానిని రాజీ చేసేకునే సత్యమైన మనస్సు కలిగిన శ్రేష్టాత్మలకు, సదా స్వయాన్ని ఎవరెడీగా ఉంచుకునే మొదటినెంబర్ పిల్లలకు, సదా మిమ్మల్ని మీరు మహిమాయోగ్యంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా చేసుకునేవారికి, బాబా యొక్క సమీపపిల్లలకు, సదా తమని తాము అమూల్య వజ్రాలుగా అనుభవం చేసుకునే అనుభవీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter